విద్యుత్తు సంస్థలో తెలంగాణ వాళ్లేరి?

- నలుగురు కొత్త డైరెక్టర్లలో ముగ్గురూ ప్రాంతేతరులే
- సీనియారిటీని పక్కనబెట్టి జూనియర్లకు అవకాశం
- మండిపడుతున్న తెలంగాణ అధికారులు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ విద్యుత్తు సంస్థల్లో ప్రాంతేతరుల పెత్తనంపై తెలంగాణవాదులు భగ్గుమంటున్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్)లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నలుగురు తాత్కాలిక డైరెక్టర్లలో ముగ్గురు ప్రాంతేతరులే ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీనియారిటీని పరిగణనలోకి తీసుకోకుండా ఎంపికచేసిన ఆ ముగ్గురూ జూనియర్లని తెలంగాణవాదులు మండిపడుతున్నారు. ఖైరతాబాద్‌లోని మింట్‌కాంపౌండ్‌తోపాటు విద్యుత్తు ఉద్యోగులు ఎక్కడ కలిసినా ప్రాంతేతర ఉద్యోగులను కీలకమైన డైరెక్టర్లుగా నియమించడంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నాడు తెలంగాణ కోసం ప్రాంతేతర ఉద్యోగులకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో విద్యుత్తు ఉద్యోగులు ముందువరసలో ఉన్నారు. ప్రస్తుతం వారినే తమ పైఅధికారులుగా తెచ్చిపెడితే ఎలా పనిచేయగలమని, ఇది తమ ఆత్మాభిమాన్ని దెబ్బతీసినట్టేనని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ప్రస్తుతం నియమించిన వారి కన్నా తెలంగాణకు చెందిన సీజీఎంలలో చాలామంది సీనియర్లు ఉన్నప్పటికీ జూనియర్లను నియమించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని విద్యుత్తు ఉద్యోగులు డిమాండు చేస్తున్నారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో డైరెక్టర్లుగా పనిచేస్తున్న ఏడుగురిని ఇటీవల ప్రభుత్వం తొలగించి, వారిస్థానంలో నలుగురిని తాత్కాలిక పద్ధతిలో నియమించడంతో ఒక్కసారిగా ఉద్యోగుల్లో అసంతృప్తి రగిలింది. వీరి నియామకాన్ని తక్షణమే రద్దు చేసి తెలంగాణ వారిని మాత్రమే డైరెక్టర్లుగా నియమించాలని తెలంగాణ విద్యుత్తు ఉద్యోగులు డిమాండు చేస్తున్నారు. ఇది విద్యుత్తు ఉద్యోగుల ఆత్మగౌరవ సమస్యగా సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలంగాణ వారికే అవకాశం ఇవ్వాలని, అవసరమైతే నోటిఫికేషన్‌లో స్వల్ప మార్పులు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

జనగామ జిల్లా నర్మెట మండలం హన్మంతాపూర్‌లోని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫాంహౌస్ ఎదుట దళితులతో కలిసి నిరసన తెలుపుతున్న మద్దూరు ఎంపీపీ

ముత్తిరెడ్డి ఫాంహౌస్ ఎదుట దళితుల నిరసన

దళితబంధు కోసం వసూలు చేసిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్

నర్మెట, ఫిబ్రవరి 2: దళితబంధు కోసం వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దళితులు శుక్రవారం జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫాంహౌస్ ఎదుట నిరసనకు దిగారు. సిద్దిపేట జిల్లా మద్దూరు ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దళితులు జనగామ జిల్లా నర్మెట మండలం హన్మంతాపూర్ గ్రామం దొడ్లగడ్డ తండాలోని ముత్తిరెడ్డి ఫాంహౌస్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దళితబంధు కోసం ఉమ్మడి మండలంలోని 62 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.లక్ష చొప్పున వసూలు చేసి తానే స్వయంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఇచ్చినట్టు తెలిపారు. సదరు మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కోరితే కొద్దిరోజులుగా రేపు మాపు అంటూ తిప్పుతున్నాడని పేర్కొన్నారు. వెంటనే తమ వద్ద తీసుకున్న డబ్బులు ఇవ్వాలని వారు ఫాంహౌస్ గేటు ఎదుట నినాదాలు చేశారు.

ఒక్కపైసా తీసుకోలేదు..

జనగామ, ఫిబ్రవరి 2(నమస్తే తెలంగాణ) : దళితబంధు పథకం కోసం ఎవరివద్దా ఒక్క పైసా తీసుకోలేదని, కొందరు కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన సొంత కూతురిని ఉసిగొల్పి మాట్లాడించారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల ముందు కూడా అదేరకమైన రాజకీయ కుట్రకు తెరలేపారని విమర్శించారు. తన పేరును వాడుకొని ఎవరైనా డబ్బులు తీసుకుంటే దానికి వారే బాధ్యులు అవుతారని అన్నారు. డబ్బులు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఎంపీ టికెట్లకు 140 దరఖాస్తులు

- గాంధీభవన్‌కు క్యూ కట్టిన ఆశావహులు
- నేటి సాయంత్రం వరకు గడువు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఆశించే వారి నుంచి శుక్రవారం పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చాయి. ఒకేరోజు వంద దరఖాస్తులు రాగా, ఇప్పటికే ఆ సంఖ్య 140కి చేరింది. దరఖాస్తుల సమర్పణకు శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉన్నది. చివరిరోజు భారీగా దరఖాస్తులు రావచ్చని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తులు అందజేసిన ముఖ్యులలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పార్టీ సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ వినోద్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి బంధువు మురళీధర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీరెడ్డి, సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ (మల్కాజిగిరి స్థానం), మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్, పారిశ్రామికవేత్త రాజేంద్రప్రసాద్ ఉన్నారు. కాగా, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, మల్కాజ్‌గిరి టికెట్‌కు అధిక సంఖ్యలో దరఖాస్తులు అందినట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ఇదిలావుండగా, విద్యావేత్త డాక్టర్ స్రవంతి పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాసు మున్షీ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.

పోటీకి ప్రొఫెసర్లు సై

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసేందుకు పలువురు ప్రొఫెసర్లు సై అంటున్నారు. వీరిలో అత్యధికులు రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తూ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్ భట్టు రమేశ్‌నాయక్ మహబూబాబాద్ నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ శుక్రవారం దరఖాస్తు చేశారు. ఇదే స్థానం నుంచి మాజీ ఎంపీ సీతారాంనాయక్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. వరంగల్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం నుంచి ప్రొఫెసర్ గాదె దయాకర్ పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. వరంగల్, పెద్దపల్లిలో ఏదో ఒక స్థానం నుంచి ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

బర్త్‌డే సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి ఆయనకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్‌రావు, భాను ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, లెజిస్లేచర్ సెక్రటరీ డాక్టర్ నరసింహాచార్యులు, బీఆర్ఎస్ ఎల్పీ సెక్రటరీ రమేశ్‌రెడ్డి, నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు, అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు గుత్తా సుఖేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలో ఎండిన పంటపొలాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

పంటలు ఎండుతున్నా నీళ్లియ్యరా?

- ఇల్లంతకుంట మండలంలో ఎండుతున్న పంటలు
- ఎస్సారార్ నుంచి అన్నపూర్ణకు వెంటనే నీటిని ఎత్తిపోయాలి
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): పంటలు ఎండుతున్నా నీళ్లియ్యరా? అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మధ్యమానేరు (శ్రీ రాజరాజేశ్వర జలాశయం) నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నీళ్లు ఎత్తిపోసి పంటలకు అందించాలని డిమాండ్ చేశారు. నాలుగైదు రోజుల్లో విడుదల చేయకపోతే రైతులతో కలిసి రోడ్డెక్కుతామని హెచ్చరించారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి, పెద్దలింగాపూర్, సిరికొండ గ్రామాల్లో ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ.. జిల్లాలోని మధ్యమానేరు నుంచి ఇతర ప్రాంతాలకు నీళ్లు తీసుకెళ్తున్న సర్కారు, అనంతగిరికి ఎందుకు సాగునీరు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెర్రెలు బారిన బీడు భూములను సాగులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో కేసీఆర్ సర్కార్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించిందని అన్నారు. తమ సర్కార్ లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పంటలకు నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించారు.

కంటతడిపెట్టిన రైతు లచ్చవ్వ..

'కేసీఆర్ సర్కారు ఉన్నప్పుడు మండు టెండల్లో నీళ్లతో పొలాలు మునిగిపోయేంత నీళ్లొచ్చినయి. ఇంకా ఎండలె ముదరలేదు. నాకున్న రెండెకరాల్లో వేసిన వరికి నీరందక ఎండిపోతుంటే, గుండె చెరువయితందని' అంటూ రసమయిని పట్టుకుని పెద్దలింగాపూర్‌కు చెందిన మహిళా రైతు మాట్ల లచ్చవ్వ బోరున విలపించింది. కేసీఆర్ సారుంటే గుంట భూమి ఎండిపోయేది కాదంటూ వెక్కివెక్కిఏడ్చింది. 'అవ్వా.. మనకు కేసీఆర్ బాపు ఉన్నారు. ఆయన ఉన్నంత కాలం మనకు రందీలేదు. అన్నివిధాలుగా అండగా ఉంటాం' అని రసమయి మహిళా రైతును ఓదార్చారు.

పత్తి, మిర్చి బిల్లులు ఇప్పించండి

- శ్రీలక్ష్మీకాంత స్పిన్నింగ్ మిల్లు బకాయిలు 3.77 కోట్లు
- గుంటూరు వ్యాపారి 48.80 లక్షలకు మోసం
- డీజీపీకి వరంగల్ పత్తి, మిర్చి రైతుల వేడుకోలు
- లేదంటే సామూహిక ధర్నాకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): తమ పంట దిగుబడులను కొని నకిలీ చెక్కులిచ్చి మోసగించిన శ్రీలక్ష్మీకాంత స్పిన్నింగ్ మిల్ యాజమాన్యంపై, గుంటూరు మిర్చి వ్యాపారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లాకు చెందిన పత్తి, మిరప రైతులు డీజీపీ రవిగుప్తాను వేడుకున్నారు. సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి నేతృత్వంలో వారు శుక్రవారం డీజీపీకి వినతిపత్రం అందజేశారు. శ్రీలక్ష్మీకాంత స్పిన్నింగ్ మిల్ యజమానులైన సీ రామేశ్వర్‌రెడ్డి, సీ స్వామిరెడ్డి, సీ హిమబిందు తమను దారుణంగా మోసం చేశారని రైతులు తెలిపారు. బకాయిలు చెల్లించాలని అడిగిన వారిని రామేశ్వర్‌రెడ్డి హింసించి చంపబోయాడని, అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు. వారిపై కేసులు నమోదు చేస్తే మరింత మంది బాధిత రైతులు బయటకు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. వారి నుంచి రావాల్సిన రూ.3.77 కోట్లు ఇప్పించాలని, లేదంటే హైదరాబాద్‌లోని వారి ఇండ్ల ముందు సామూహిక ధర్నాకు అనుమతి ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేశారు. గుంటూరు మిర్చి వ్యాపారి ఎరువు జోసెఫ్‌రెడ్డి రైతులకు నకిలీ చెక్కులిచ్చి రూ.48.80 లక్షలకు మోసం చేశాడని, అతనిపై కూడా కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాసాని ప్రకాశ్‌రెడ్డి, చిన్నపురెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సాంబిరెడ్డి, శ్రీపతి రాజకొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల ఆక్రమణ

రాత్రివేళ ప్రవేశించిన గ్రామస్థులు • ఖాళీ చేయించిన అధికారులు

భిక్కనూరు, ఫిబ్రవరి 2: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కొందరు ఆక్రమించారు. రాత్రికి రాత్రే వచ్చి ఇండ్లను స్వాధీనం చేసుకున్నారు. బస్వాపూర్, సిద్దరామేశ్వనగర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కోసం 44వ జాతీయ రహదారికి ఆనుకొని 50 డబుల్ బెడ్రూం ఇండ్లను కేసీఆర్ హయాంలో నిర్మించారు. లబ్ధిదారులకు కేటాయించే విషయంలో కొద్దిగా ఆలస్యమైంది. ఈ క్రమంలో బస్వాపూర్ గ్రామానికి చెందిన కొందరు గురువారం రాత్రి 9 గంటల సమయంలో డబుల్ బెడ్రూం ఇండ్లలోకి అక్రమంగా ప్రవేశించారు. అధికారులు వేసిన తాళాలు పగులగొట్టి, ఇండ్లను ఆక్రమించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శివప్రసాద్, ఇతర అధికారులు శుక్రవారం ఉదయం అక్కడికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. ఆక్రమించుకున్న ఇండ్లను తిరిగి స్వాధీనం చేసుకుని తాళాలు వేయించారు. ఇండ్లు కేటాయించకముందే ఇలా ఆక్రమించుకోవడం సరికాదని, మరోసారి ఇలా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయిస్తామని, అప్పటివరకు వేచి ఉండాలని సూచించారు.

• అంగన్‌వాడీల్లో ముక్కిన కంది పప్పు

మంచిర్యాల జిల్లా భీమారం అంగన్‌వాడీ కేంద్రంలో పురుగు పట్టి, ముక్కిన కందిపప్పు పంపిణీ చేశారు. పది రోజుల క్రితం భీమారంలోని జయశంకర్ కాలనీలోగల 6వ అంగన్‌వాడీ సెంటర్‌కు ఓదక్క అనే గర్భిణీ అయిన తన కోడలు లావణ్యతో కలిసి వెళ్లారు. అర కిలో కంది పప్పు ప్యాకెట్ తీసుకొని ఇంటికి వచ్చారు. శుక్రవారం వంట కోసమని ప్యాకెట్ విప్పి చూడగా, పప్పు ముక్కిపోవడంతో పాటు పురుగు పట్టడంతో ఇంటి బయట పారబోశారు. – భీమారం

రామన్నపేటలో పులి కలకలం?

రామన్నపేట, ఫిబ్రవరి 2 : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రం శివారులో పులి కనిపించిందన్న వార్త కలకలం రేపింది. గూడ్స్ గార్డ్ సమాచారంతో పోలీస్, అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై పులి కదలికలను గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం గూడ్స్ చిట్యాల నుంచి బీబీనగర్ వైపు వెళ్లింది. ఆ సమయంలో 45వ కిలోమీటర్ రాయి (హరిహర పుత్ర రైస్‌మిల్లు) వద్ద పెద్దపులి ట్రాక్‌ను దాటి కొమ్మాయిగూడెం గ్రామం వైపు వెళ్లినట్టు రైలు చివరి క్యాబిన్‌లో డ్యూటీ చేస్తున్న గార్డ్ రామన్నపేట రైల్వేస్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించాడు. వెంటనే స్టేషన్ మాస్టర్ రైల్వే ఉన్నతాధికారులతోపాటు పోలీస్, అటవీ శాఖ అధికారులకు తెలిపారు. సీఐ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారులు స్థానిక యువకులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. రైతులు, గొర్రెల కాపరులను అప్రమత్తం చేశారు. పులి తిరుగుతున్నదన్న విషయం తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పులి సంచారం గురించి డీఎఫ్‌వో శోభారాణిని సంప్రదించగా అటవీ సిబ్బంది పులి ఆనవాళ్లను గుర్తించే పనిలో ఉన్నట్టు తెలిపారు.

ఆ చిరుతను బంధించండి..

- అధికారులను ఆదేశించిన చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పర్గెయిన్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్న చిరుతను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ పర్గెయిన్ ఆదేశించారు. కొంతకాలంగా ఈ రెండు జిల్లాల పరిధిలో తిరుగుతున్న చిరుత పలుమార్లు రైతుల కంట పడింది. పెంపుడు జంతువులపై దాడి చేస్తున్నది. దీంతో పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. చిరుతను బంధించి అమ్రాబాద్ అడవుల్లో విడిచిపెట్టేలా చర్యలు తీసుకోవాలనిఎంసీ పర్గెయిన్ ఆదేశించారు.

ట్యాబ్లెట్ల కిక్కు గుట్టురట్టు

- భారీగా మత్తు గోలీలు స్వాధీనం
- నల్లగొండలో ముగ్గురి అరెస్ట్

నీలగిరి, ఫిబ్రవరి 2: మత్తు ట్యాబ్లెట్లు విక్రయిస్తున్న, వాడుతున్న ముగ్గురిని నల్లగొండ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. నల్లగొండలో శుక్రవారం ఎస్పీ చందనాదీప్తి మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.. నల్లగొండలో ప్రిస్క్రిప్షన్ లేకుండా స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్, అల్ట్రా కింగ్, ట్రామాడెక్స్ ఇంజక్షన్లతో కిక్కు పొందుతున్న పట్టణానికి చెందిన ఎండీ మహమ్మద్ జబీఉల్లా, మహ్మద్ సల్మాన్‌ను పట్టణ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. వీరు మూడేండ్లుగా శివాజీనగర్‌కు చెందిన తౌడోజు నరేశ్‌కు చెందిన న్యూ హెల్త్‌కేర్ ఫార్మసీలో ఎక్కువ మోతాదులో ట్యాబ్లెట్స్ తీసుకుని మత్తు అనుభూతిని పొందుతున్నా రు. టాస్క్‌ఫోర్స్ అధికారులు, వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం సదరు మెడికల్ షాపులో తనిఖీలు చేయగా వారి వద్ద 4,032 స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్ మాత్ర లు, 585 అల్ట్రా కింగ్ టాబ్లెట్స్, 300 ట్రామాడెక్స్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మహమ్మద్ జబీఉల్లా, మహ్మద్ సల్మాన్, విక్రయిస్తున్న తౌడోజు నరేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏపీలో పట్టుబడిన 7 కిలోల బంగారం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లో భారీగా బంగారం పట్టుబడింది. నెల్లూరు జిల్లా గూడూరు నుంచి రైలులో కొందరు బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్టు పశ్చిమగోదావరి జిల్లా పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు రైల్వేస్టేషనల్‌లో తనిఖీలు నిర్వహించి 10 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 6.92 కిలోల బంగారంతో పాటు రూ.49,970 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ మార్కెట్‌లో దాదాపు రూ.4 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ తెలిపారు. 10 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు వెల్లడించారు.

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15 | మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.30
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 6.00PM
లక్ష్మీకళ - మూసాపేట 11.15,6.30PM | టివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 4.15PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.35PM
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00AM | లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.35PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.30PM | సత్యనెక్లెస్ - కవాడిగూడ 11.30,8.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.20PM | అశోక - వై.జంక్షన్ 2.30,8.15PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,10.50PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,8.10PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,7.45PM | మీరజ్ - ఐడిపిఎల్ 11.15,8.10PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.55,10.40PM | మీరజ్ - చందానగర్ 11.15,8.10PM
PVR గలేరియా - పంజాగుట్ట 11.25,8.10PM | ఎఎంఆర్ - మౌలాలి 1.15PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.30,4.15PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.00,7.45PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.10PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.15,8.10PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,7.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,10.50PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45,4.40PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.55PM | జిపిఆర్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఎస్2 - మల్లాపూర్ 11.15,8.10PM | ఏషియన్‌రాధిక - కాప్రా 11.00AM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.25,7.55PM | సినీప్లానెట్ - కొంపల్లి 10.30,7.40PM
CCPL - మల్కాజ్‌గిరి 5.35,11.05PM | ఎఎంబి - గచ్చిబౌలి 10.55,4.25PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 11.00,10.30PM | ఎఎఎ - అమీర్‌పేట్ 10.40,4.25PM
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,5.20PM | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15PM
సుధ - శాలిబండ 12.00,5.25PM | షా కాంప్లెక్స్ - చింతల్ 6.15PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,8.00PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,7.25PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30,10.20PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.30,7.50PM | జెపి - చందానగర్ 10.55,4.40PM
జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ముక్త శ్రీనివాస్ - కరీంనగర్ | యస్.ఆర్. శ్రీనివాస - మంథిని
పివిఆర్ యస్2 - వరంగల్ | తిరుమల ఎ/సి - కరీంనగర్ | సినీమ్యాక్స్ ఎ/సి - జహీరాబాద్
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం | గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
దేవి 70 ఎ/సి - జనగాం | ప్రతిమా ఎ/సి - కరీంనగర్ | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విశ్వరూప - కొత్తగూడెం | వేణుమాల్ - నిజామాబాద్ | సినిమాస్ ఎ/సి - ఆర్మూర్
పరమేశ్వరి - కొత్తకోట | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | జెమిని ఎ/సి - మంచిర్యాల
అలంకార్ - సూర్యాపేట్ | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్ | మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్
శ్రీరామ - సుల్తాన్‌బాద్ | మహేశ్వరి - నారాయణపేట్ | మిరాజ్ ఎ/సి - రాయచూర్
శ్రీదేవిమాల్ - హన్మకొండ

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05PM | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.20PM | ఎఎంఆర్ - మౌలాలి 10.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.30PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40PM | లక్ష్మీకళ - మూసాపేట 9.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.30PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 7.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.40PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.35PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.40PM | ఎఎంబి - గచ్చిబౌలి 1.10,7.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.00PM | ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,7.20PM
CCPL - మల్కాజ్‌గిరి 1.50PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.40PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.20PM | జెపి - చందానగర్ 10.10,4.35PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.15PM

SUPER HIT.. నేడే చూడండి

శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 2.00,9.00PM
ఎఎంబి - గచ్చిబౌలి 10.30,7.25PM | అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30
ఎఎఎ - అమీర్‌పేట్ 10.35,4.40 | మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
తాళ్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,6.00PM | సత్యనెక్లెస్ - కవాడిగూడ 10.40,3.45,10.40PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.50PM | అశోక - వై.జంక్షన్ 10.40,4.20,10.30PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,7.50PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15,10.50PM | మీరజ్ - ఐడిపిఎల్ 1.35,10.50PM
PVR నెక్సస్ - కూకట్‌పల్లి 11.00,7.40,11.00 | మీరజ్ - చందానగర్ 1.35,10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,5.15,10.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,10.50PM | లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.05PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.50,10.50PM | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 2.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.50PM | సికింద్రాబాద్ 5.30,10.40PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 2.15,8.00PM | ఎఎంఆర్ - మౌలాలి 12.30,9.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00,8.00PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30,9.30PM
PVR ఎస్2 - మల్లాపూర్ 5.00,10.50PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,7.45PM
లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,5.00PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.45,1.35PM
CCPL - మల్కాజ్‌గిరి 11.30,5.10PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,1.15,7.35PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 1.35,10.40PM | లక్ష్మీకళ - మూసాపేట 2.15,6.15,9.30PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.35,10.40PM | జిపిఆర్ - కూకట్‌పల్లి 1.00,7.00PM
సుధ - శాలిబండ 2.25,8.10PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.15,8.15PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,8.00,10.40PM | జెపి - చందానగర్ 10.30,7.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,4.40,10.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 2.00,10.30PM
జెమిని ఎ/సి - మంచిర్యాల | వేణుమాల్ - నిజామాబాద్ | ముకుంద్ - మహబూబాబాద్
ముక్త శ్రీనివాస్ - కరీంనగర్ | సినిమాస్ ఎ/సి - ఆర్మూర్ | సితార ఎ/సి - సంగారెడ్డి
ప్రతిమా ఎ/సి - కరీంనగర్ | పివిఆర్ యస్2 - వరంగల్ | తోర్ సినిమాస్ - పాల్వంచ
మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్ | జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | శ్రీదేవిమాల్ - హన్మకొండ | నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
విష్ణురామ్ ఎ/సి- కోదాడ | ప్రియా డీలక్స్ - కామారెడ్డి | భవాని ఎ/సి - కాజీపేట్
జిహెచ్ఆర్ ఎ/సి- కోదాడ | శ్రీనివాస ఎ/సి - ఖమ్మం | అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - నల్గొండ | మిరాజ్ ఎ/సి - రాయచూర్
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్